



# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 08 సెప్టెంబర్ 2025 పేజీలు : 04


# పరిటాల స్వగ్రామం వెంకటాపురంలో మంత్రులు, ఎమ్మెల్యేల సందడి

- పరిటాల ఘాట్ వద్ద నివాళులర్పించిన మంత్రులు, ఎమ్మెల్యేలు
- మహాలయ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న మంత్రులు, టిడిపి నేతలు
- పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌తో ఆత్మీయ కలయిక
- సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ విజయవంతంపై సమీక్ష



పరిటాల ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు



రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు

**రామగిరి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, టిడిపి రాష్ట్ర నాయకులు రాకతో పరిటాల స్వగ్రామం రామగిరి మండలం వెంకటాపురంలో సందడి వాతావరణం కనిపించింది. సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ కోసం జిల్లాకు వచ్చిన మంత్రులు ఆదివారం వెంకటాపురంలో పర్యటించారు. రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, రవాణా శాఖా మంత్రి మండ్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివ రావు, ఉగ్ర నరసింహ రెడ్డి, ఆనంద్ రావు, రాష్ట్ర మారీ టైం బోర్డు ఛైర్మెన్ దామాచర్ల సత్యతో పలువురు రాష్ట్ర నాయకులు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్చార్జి శ్రీరామ్ ఆహ్వానం మేరకు వెంకటాపురం వచ్చారు. ముందుగా వారు పరిటాల ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాలను పరిశీలించారు. అనంతరం పరిటాల సునీత, శ్రీరామ్‌తో కలసి మహాలయ పౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఆ తర్వాత అనంతపురం జిల్లా కేంద్రంలో ఈ నెల 10న జరగనున్న "సూపర్ సిక్స్–సూపర్ హిట్" భారీ బహిరంగ సభ విజయవంతం చేయడం గురించి సమీక్షించడంతో పాటు జిల్లా రాష్ట్ర రాజకీయాల గురించి చర్చించు కున్నారు. పరిటాల రవితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆ రోజుల్లో ఆయన చేసిన రాజకీయం రాష్ట్రంలో ఎంతో మందికి ధైర్యాన్ని ఇచ్చిందని సీనియర్ నాయకులు అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు రావడంతో వెంకటాపురంలో సందడి వాతావరణం నెలకొంది. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల నుంచి నాయకులు తరలివచ్చి మంత్రులు ఎమ్మెల్యేలను కలిశారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ ఏర్పాట్లపై

# విస్తృత సమీక్ష చేసిన మంత్రుల బృందం




ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను సమీక్షిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్



**అనంతపురం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త బ్యూరో**

ఈ నెల 10న సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవసభ నిర్వహణకు సంబంధించి ప్రస్తుతం జరుగుతున్న ఏర్పాట్లపై రాష్ట్ర మంత్రులు, కూటమి ప్రభుత్వ నాయకులు , జిల్లా కలెక్టర్, ఎస్పీ మరియు ముఖ్య నాయకులు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివారం సాయంత్రం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక వాణిజ్య పనులు , శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యాల కేశవ్, రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంప్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ,రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే దేవినేని ఉమా, సి.ఎం. పర్యటనల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్,సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు,జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,జిల్లా ఎస్పీ జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ, రాష్ట్రకార్మికసంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకట శివుడు యాదవ్,అహుడా ఛైర్మన్ వరుణ్, బిజెపి నాయకులు తదితరులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభను విజయవంతం చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని మంత్రులు ముఖ్య నాయకులకు సూచించారు. సభ నిర్వహణకు సంబంధించిన పనులపై ప్రత్యేక దృష్టిని సారించి కార్యక్రమాన్ని విజయ్నవతం చేయాలని మంత్రులు తెలిపారు. అనంతరం విజయోత్సవ సభకు జన సమీకరణ, వసతుల ఏర్పాట్లు, సబావేదిక పనులు ,పోలీసు భద్రతా చర్యలు, పార్కింగ్ స్థలాల కేటాయింపు, సీటింగ్ సౌకర్యాలు, నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగింపు, హెలిప్యాడ్ పనులు, భోజన వసతి ఏర్పాట్లు, త్రాగునీటి సరఫరా , ట్రాఫిక్ నియంత్రణ, మీడియా సమన్వయ సహకారాలు, బారికేడ్స్ ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళిక బద్ధంగా అవసరమైన మేరకు చర్యలు తీసుకోవాలని మంత్రులు సూచించారు. అనంతరం సభ నిర్వహణ ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్ల పనులకు సంబంధించి పలు విషయాలపై సూచనలు చేశారు.

# అసెంబ్లీకి రా చర్చిద్దాం : మంత్రి సవిత



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

**సోమందేపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

రాష్ట్రాన్ని అదోగతి పట్టించి నేడు శ్రీరంగ నీతులు చెబుతున్నాడు దమ్ముంటే అసెంబ్లీకి రా చర్చిద్దాం అంటు జగన్ పై మండి పడ్డారు మంత్రి సవిత, స్థానిక తేదేపా కార్యాలయంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం పై ఆదివారం తేదేపా శ్రేణులతో సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా పెనుకొండ నియోజకవర్గ పరిశీలకులు ఆంజనేయులు, నరసింగరావు,రాష్ట్ర మార్క్ ఫెడ్ ఛైర్మెన్ బంగార్రాజు విచ్చేయగ,రాష్ట్ర మంత్రి సవిత వారితో కలిసి తేదేపా శ్రేణులకు దిశా నిర్దేశం చేసారు, తన తండ్రి శవం ప్రక్కన కూర్చోని సంతకాలు పెట్టించుకున్న ఘనత రంగులరెడ్డిది అని,నాడు బాబాయ్ గొడ్డలి పోటు ని గుండెపోటుగ చెప్పిన ఘనత ఈ జగన్ ది అన్నారు,నేడు రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు యూరియా, డిఏపి పుష్కలంగా అందిస్తుంటే దానిని

మిగతా 3 లో....

# అనంతపురం తెలుగుదేశం పార్టీ గడ్డ...!

- సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను విజయవంతం చేద్దాం - మంత్రి గొట్టి పాటిరవికుమార్,ఎమ్మెల్యే ఆనందరావు పిలుపు
- చేసిన మంచినికూడా వైసీపీ చెడుప్రచారాలు చేస్తోంది: పరిటాల శ్రీరామ్




మంత్రి, ఎమ్మెల్యేలు, పరిటాలశ్రీరామ్‌ను సన్మానిస్తున్న చేనేతప్రముఖులు,టీడీపీనాయకులు, మాట్లాడుతున్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**ధర్మవరం,సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వంఅమలు చేస్తున్న సం క్షేమ పథకాల విషయంలో వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను సూపర్సిక్స్‌సూపర్హిట్ సభ ద్వారానే సమాదానం చెబుతామని విద్యుత్శాఖ మ గొట్టిపాటి రవికుమార్, అమలాపురం ఎమ్మెల్యేఆనందరావు, నియోజకవర్గటీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్లు పిలుపు నిచ్చారు. ఎర్రగుంట టీడీపీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం టీడీపీ నాయకులు. కార్యకర్తలతో పరిటాలశ్రీరామ్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, అమలాపురం, కనిగిరి ఎమ్మెల్యేలు ఆనందరావు, ఉగ్రనరసింహులు, జనసేనపార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డిశ్రీనివాసులు హాజరయ్యారు. ఎమ్మెల్యేలు ఆనందరావు. త్రిరవికుమార్, ఉగ్రనరసింహ, పరిటాలశ్రీరామ్లు లకు చేనేత ప్రముఖులు సంధారాఘవే, నాయకులు జింకా పురుషోత్త పే ఆది స్థాయిలు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...పరిటాల రవితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సూపర్ సిక్స్‌సూపర్హ్స భ సందర్భంగా వెంకటాపురం వెళ్లడం చాలాసంతోషంగా ఉందన్నారు. పరిటాలశ్రీరామ్ నాయకత్వంలో ఇక్కడ పార్టీ ఎంత బలంగా ఉందో అర్థమవుతోందన్నారు. ప్రతినాయకుడు, కార్యకర్త ప్రతిష్టాత్మకంగా తీసుకుని గ్రామస్థాయిలోకి వెళ్లి జనసమీకరణ చేయాలని సూచించారు. మనం చేసే మంచి గురించి ప్రజలకు చెప్పే అవకాశం వచ్చిందన్నారు. సంక్షేమ పథకాల విషయంలో అందరూ సంతోషంగా ఉన్నారని ఈ నేపథ్యంలో ఈ సభను విజయవంతం చేసేం దుకు కూడా ప్రజలు ముందుకొస్తున్నారన్నారు. జగన్రెడ్డి పాలనలో రాష్ట్రం ఏ విధంగా అధ్వాన్నంగా మారిందో అందరికి తెలుసనన్నారు. ఇలాంటి పరిస్థితి నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి ఎన్నో అభివృద్ధికార్యక్రమాలు చేయడమే కాకుండా చెప్పిన మాట ప్రకారం అన్ని పథకాలు అమలు చేస్తున్న నాయకుడు సీఎం చంద్రబాబుఅన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ.. మళ్ళీమళ్లీ ముఖ్యమంత్రిగా చం ద్రబాబు రావాలని ప్రజల అభిప్రాయపడుతున్నారన్నారు. రాష్ట్రంలో డబ్బులు ఉండి పథకాలు అమలు చేయలేదని, చంద్రబాబు సమర్థవల్లే పథకాలు అమలు చేసు న్నారన్నారు.అనంతరం పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూ...వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం పదేళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. ఇలాంటి పరిస్థితులలో మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబనాయుడు ఒక వైపు సంక్షేమం, మరోవైపు అభివృద్దిని సమానంగా ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఎవరు ఊహించని విధంగా 14 నెలల్లో సూపర్ సెక్స్ హామీలు అమలు చేశారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ గుంతల రోడ్డు లేకుండా చేశారన్నారు. కానీ ఇలాంటి మంచిని కూడా వైసీపీ నాయకులు చెడుగా ప్రచారం చేస్తున్నారన్నారు. దీనిని సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలోఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతంకాటమయ్య, టీడీపీ నాయకులు చింతలపల్లి మహేశ్ చౌదరి, పరిశేసుధాకర్,సంధారాఘవ, పణికుమార్, నాగూల్సూస్సేన్, భీమనేని ప్రసాదానాయుడు, పురుషోత్తంగౌడ్, చిం తపులుసు పెద్దన్న, రాళ్లపల్లిషరీప్, వేణుగోపాల్రెడ్డి, మాధవరెడ్డి, కరెంటుఆది, గొట్లూరుశీన,చట్టా లక్ష్మీ నారాయణ, అంబటిసనత్,బొట్టుకిష్ట, జింకలరాజన్న, సాలు ఎ.రాంపురం శీన, గంగారపురవి, తలారిచంద్రమోహన్, బీరేశీన తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు పెట్టిన అనంతరం మహిళామణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

- కూటమి ప్రభుత్వం వచ్చిన 14 నెలల్లోనే 90 శాతం హామీలు నెరవేర్చాం - టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు వెల్లడి




అనంతపురంలో బహిరంగ సభ జరిగే ప్రాంతంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యేలు ఇతర నాయకులు

**అనంతపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫ్రీ బస్సు పథకాన్ని అమలు చేసిన తర్వాత మహిళామణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల్లోనే 90శాతం హామీలు నెరవేర్చామని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు వెల్లడించారు. కడపలో జరిగిన మహానాడుకు మించి అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్ సభ సూపర్‌హిట్ అవుతుందని ఆయన వెల్లడించారు. ఈ నెల 10వ తేదిన అనంతపుఉరంలో జరిగే సూపర్ సిక్స్ విజయోత్సవ సభను పురస్కరించుకుని జిఎంఆర్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న సభకు సంబంధించి ఏర్పాట్లను టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఇతర ఎమ్మెల్యేలు, ఎంపిలతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, దగ్గుపాటి వెంకట ప్రసాద్, ఎంఎస్.రాజు, బండారు శ్రావణిశ్రీ, కాలవ శ్రీనివాసులు, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, గుంటూరు మేయర్ కోవెల మూడి రవీంద్ర, ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణరాజు, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్, సత్యసాయి జిల్లా అధ్యక్షులు అంజినప్ప, ఏడిసిసి బ్యాంకు అధ్యక్షులు ముంటిమడుగు కేశవరెడ్డి, టిడిపి జిల్లా నేతలు నరసానాయుడు, రామలింగారెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి, టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. టిడిపి, బిజెపి, జనసేనలు కలిసి కట్టుగా ఎన్నికలకు ముందు ప్రచారం చేశామని, ప్రజలకు నిర్దిష్టమైన హామీలు ఇచ్చామన్నారు. అధికారంలోకి వచ్చిన 14 నెలల్లోపే 100 శాతం హామీలు నెరవేర్చడం అన్నది గతంలో ఎప్పుడు చూడలేద న్నారు. ముఖ్యంగా తల్లికి వందనం, ఆర్టీసి బస్సుల్లో ఉచితప్రయాణంపై ప్రతి మహిళ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. అందుకే అనంతపురం భారీ బహిరంగ సభ ద్వారా ప్రజలకు తాము ఇచ్చిన హామీలు ఏ విధంగా అమలు చేశామన్నది చెప్పబోతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, మంత్రి నారాలోకేష్‌తోపాటు రాష్ట్రంలోని అందరు ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్యేలు, కూటమి పార్టీ నాయకులందరూ హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ హామీల అమలుపై ప్రతి ఇంటా సంతోషం కనిపిస్తోందని, ప్రజలు కూడా స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు సిద్దంగా ఉన్నారన్నారు.

# తిమ్మంపల్లి చేరుకున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి

- సిఎం అనంతపురం పర్యటన కారణంగా భద్రత కల్పించలేమన్న జిల్లా ఎస్‌పి



**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తిరిగి తిమ్మంపల్లి చేరుకున్నారు. తాడిపత్రిలోకి అడుగుపెట్టి 24 గంటలు గడువకముందే పోలీసుల విజ్ఞప్తి మేరకు పెద్దారెడ్డి తిమ్మంపల్లికి పోవాల్సి వచ్చింది. అదేమంటే...ఈనెల 10వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అనంతపురం పర్యటన సందర్భంగా ఆయనకు తాడిపత్రిలో తాము భద్రత కల్పించలేమని పోలీసులు స్పష్టం చేశారు. అవసరమైతే ముఖ్యమంత్రి పర్యటన అనంతరం 10వ తేదీ తర్వాత తాడిపత్రికి రావొచ్చని పోలీసులు ఆయనకు సూచించారు. చేసేదిలేక ఆయన ఆదివారం ఉదయం తాడిపత్రి నుండి వెళ్లిపోయారు. సార్వత్రిక ఎన్నికల ముందు, అనంతరం తాడిపత్రిలో నెలకొన్న పలు సంఘటనల నేపథ్యంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి పట్టణానికి దాదాపు 15 నెలల పాటు దూరంగా ఉండాల్సి వచ్చింది. సార్వత్రిక ఎన్నికలప్పుడు పోలింగ్ సమయంలో తాడిపత్రి పట్టణంలో జరిగిన అల్లర్లు, ఘర్షణల దృష్ట్యా ఆయన కొన్ని నెలలపాటు తాడిపత్రి పట్టణ బహిష్కరణకు గురయ్యారు. ఆ తరువాత తిరిగి తాడిపత్రి పట్టణంలోకి ప్రవేశించాలని ఎన్నిసార్లు ప్రయత్నించినా మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పెద్దారెడ్డిని అడ్డగించిన విషయం తెలిసిందే. ఈ నెల 10వ తేదీ తరువాత తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి పట్టణంలోకి ప్రవేశించే సమయంలో మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రిలో లేరు. జె.సి ప్రభాకర్‌రెడ్డి బావ వృద్ధాప్యం కారణంగా అకాల మరణం చెందారు. దీంతో జె.సి స్థానికంగా లేరు. అందులోనూ ఈనెల 10వ తేదీ తరువాత కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి పట్టణంలోకి ప్రవేశిస్తే ఎలాంటి సంఘటనలు, పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందో అని పలువురు చేర్చించుకుంటున్నారు.

# పల్లె రఘునాథరెడ్డి ఇంటిలో మంత్రులకు తేనేటి విందు

- సిఎం సభ ఏర్పాట్లపై మంత్రులు, ఎమ్మెల్యేలు సమీక్ష
- సిఎం సభ విజయవంతానికి సన్నాహాలు





మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఇంటిలో సమావేశమైన మంత్రులు, ఇతర నేతల దృశ్యాలు

**అనంతపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర మాజీ మంత్రి డా.పల్లె రఘునాథరెడ్డి నివాసంలో సోమవారం ఉదయం ఈ నెల 10వ తేదిన సీఎం చంద్రబాబు సూపర్‌సిక్స్ విజయోత్సవంకు సంబంధించి మంత్రులు, ఎమ్మెల్యేలు సమీక్షించారు. సీఎం సభను కనీ విని ఎరుగని రీతిలో విజయవంతం చేయాలని ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రులు ప్రత్యేకంగా చర్చించారు. నియోజకవర్గాల వారీగా జనసమీకరణ, వాహనాల ఏర్పాట్లపై ప్రత్యేకంగా మాట్లాడారు. రాయలసీమ జిల్లాల్లో భాగంగా అనంతపురంలో జరిగే సభను కూటమి నేతలు, కార్యకర్తలు విజయవంతం చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలకు దశ, దిశను నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, రామ్‌ప్రసాద్‌రెడ్డి, మంత్యన సత్యనారాయణరాజు, ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ కోవెల మూడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఇంటిలో మంత్రులు, ఇతర నేతలు అల్పాహారం తీసుకున్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, పివికెకె ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె నివాసం ఎంతో అద్భుతంగా ఉందని మంత్రులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లాకు చెందిన స్థానిక ప్రజా ప్రతినిదులు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**యూరియా కొనుగోలులో సమస్యలు ఉన్నట్లయితే కమాండ్ కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేయాలి : జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్**



యూరియా నిలువ చేసిన గొడవలు పరిశీలించిన కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 07 ప్రభాతవార్త**

యూరియా సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. ఆదివారం రాప్తాడు మండలంలోని ప్రసన్నాయనపల్లి పంచాయతీ పరిధిలోని అయ్యవారిపల్లి రోడ్ లో ఉన్న మార్క్ఫెడ్ స్టాక్ స్టోర్ చేసే అవేజ్ గొడౌన్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోడౌన్ కు ఇంతవరకు ఎంత యూరియా వచ్చింది, రైతు సేవా కేంద్రాలకు, పిఏసీఎస్, డిసిఎమ్ఎస్ లకు ఎంత యూరియా పంపించారు, గతేడాదికన్నా ఎక్కువ వచ్చిందా, తక్కువ వచ్చిందా, ఎంత నిల్వ ఉంది, యూరియా పంపిణీలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవేజ్ గొడౌన్ నుంచి రైతు సేవా కేంద్రాలకు, పిఏసీఎస్, డిసిఎమ్ఎస్ లకు యూరియా పంపించడంపై దృష్టి సారించాలన్నారు. సీఎంఏఐడి యాప్ ద్వారా యూరియా డిస్పోజ్ సజావుగా చేపట్టాలన్నారు. యూరియా కొనుగోలులో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే లేదా అధిక ధరల అమ్మకాలుకు సంబంధించిన ఫిర్యాదులు కొరకు జిల్లా కలెక్టరు వారి కార్యాలయము నందు ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8500292992 కు ఫోన్ చేసి సమస్యను తెలియజేయవచ్చన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్ పై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. అవేజ్ గొడౌన్ కు ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు రెండు వేల టన్నుల యూరియా రావడం జరిగిందని, ఆదివారం కోరమండల్ యూరియా 300 మెట్రిక్ టన్నులు, పిపిఎల్ యూరియా 200 మెట్రిక్ టన్నులు వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, గొడౌన్ మేనేజర్ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

02ATP07_02ATP07.qxd 07-09-2025 PM 11:02 Page 1



## లేపాక్షి ఆలయం మూసివేత


ఆలయాన్ని మూసివేస్తున్న అర్చకులు

**లేపాక్షి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీదుర్గా వీరభద్రస్వామి దేవాలయాన్ని ఆదివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఈఓ నరసింహమూర్తి ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహశర్మ తాళాలు వేసి మూసివేశారు. ఆదివారం రాత్రి చంద్రగ్రహణం నేపథ్యంలో ఆగమశాస్త్రం ప్రకారం ఆలయాన్ని తెరిచేందుకు వీలు వుండదు. దీంతో వారు మధ్యాహ్నం మూసివేశారు. సోమవారం ఉదయం ఆలయం శుద్ధిచేసి పూజలు నిర్వహించడం జరుగుతుందని స్వామివార్లకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించి విశేష పూజలు చేసిన అనంతరం ఆలయాన్ని పునః ప్రారంభిస్తారని ఆలయ అర్చకులు తెలిపారు.

## సూపర్ సిక్స్-సూపర్ హిట్ బహిరంగసభను విజయవంతం చేయండి

**మడకశిర సెప్టెంబర్ 07 ప్రభాతవార్త**


చంద్రశేఖర్

ఈనెల 10వ తేదీన జిల్లా కేంద్రమైన అనంతపురములో నిర్వహిస్తున్న సూపర్ సిక్స్-సూపర్ హిట్ బహిరంగసభను విజయవంతం చేయాల్సిందిగా బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అనంతపురములో జరుగు భారీ బహిరంగసభకు కూటమి నాయకులు ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ లు విచ్చేస్తున్నారని ఆయన తెలియజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో సూపర్ సిక్స్ హామీలన్నింటిని నెరవేరుస్తున్న సందర్భంలో నిర్వహిస్తున్న సూపర్ సిక్స్- సూపర్ హిట్ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని బిజెపి, తేదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని బహిరంగసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రైతు పోరు కార్యక్రమంను విజయవంతం చేయండి: రంగస్వామి

**మడకశిర సెప్టెంబర్ 07 ప్రభాతవార్త**


ఉప సర్పంచ్ రంగస్వామి

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 9వ తేదీన పెనుకొండ డివిజన్ ఆర్డీఓ కార్యాలయం వద్ద వైకాపా ఆధ్వర్యంలో తలపెట్టిన రైతు పోరుబాట కార్యక్రమంను విజయ వంతం చేయాలని బుళ్లసముద్రం ఉప సర్పంచ్ బుళ్లసముద్రం పంచాయతీ వైకాపా అధ్యక్షుడు రంగస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. మడకశిర నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో రైతు పోరుబాట కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరు పాల్గొని రైతులకు తోడుగా నిలిచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున రైతు పోరుబాట కార్యక్రమంను విజయవంతం చేయాలని రంగస్వామి కోరారు.

## ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏను పునరుద్దరించాలి



ఎఫ్‌సిఆర్ఏ పునరుద్దరించాలని నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**అగళి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ రైతులకు, విద్యార్థులకు ఎంతో సేవ చేసిందని, ఉచిత వైద్యం, ఉచిత విద్య, రైతుల పొలాల్లో గట్లు వేయడం, ఫారం పొండ్ల తవ్వకం, చెక్ డ్యాంల నిర్మాణం లాంటి పనులను చేసిందని సదరు ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్ఏను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని, ఫలితంగా ఆర్డిటి సంస్థకు విరాళాలు రావడం లేదని, విరాళాలు రాకుంటే విద్య, వైద్యం, పేదల గృహ నిర్మాణాలు నిలిచిపోతాయని, రామలపల్లికి చెందిన ఆర్డిటి అభిమానులు సర్పంచు కృష్ణప్ప, మంజునాథ్, ఈరనాగప ్ప, రఘు తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సంస్థకు వచ్చే నిధులను ఎఫ్‌సిఆర్ఏను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు.

## రైతు సేవాకేంద్రాల్లో ఎరువులు సిద్దం

**- రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**అగళి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
అగళి మండలంలో రైతులకు అవసరమైన ఎరువులు రైతు సేవా కేంద్రాల్లో సిద్దంగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి ఉమేష్, తహశీల్దారు సుబ్బారావు అన్నారు.

ఆదివారం అగళి, ఇరిగేపల్లి, హెచ్‌డి హళ్లి, కోడిపల్లి, ఆర్‌జి.హళ్లి, నర్సాంబూది రైతు సేవా కేంద్రాల్లో ఎరువుల బస్తాలను పరిశీలించారు. రైతులకు అవసరమైన ఎరువులను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అగళి మండలంలో ఎరువుల పంపిణీని ప్రారంభించారు. జడ్పిటిసి ఉమేష్, తహశీల్దారు సుబ్బారావు, కన్వీనర్ తిప్పేస్వామి, ఏఓ నాగరాజు చేతుల మీదుగా ఎరువులను పంపిణీ చేశారు. డిఎపి బస్తా 1350 రూపాయలని, కాంప్లెక్స్ 1590, యూరి బస్తారు 216.50 పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా నానో యూరియా, డిఎపిలను పంపిణీ చేస్తామని తెలిపారు. బాటిల్ నానో యూరియా 225 రూపాయలని, డిఎపి 600 రూపాయలని, ఇవి ఎరువుల కన్నా ఎక్కువగా పని చేస్తాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఏఓ నాగరాజు అన్నారు. మండలంలో యూరియా కొరత లేదని, ఇతరులు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని, రైతులు వాటిని పట్టించుకోకుండా రైతు సేవా కేంద్రాలకు వెళ్లి ఎరువులను తీసుకోవాలని జడ్పిటిసి ఉమేష్ తెలిపారు.

## విద్యుత్‌షాక్‌తో రైతుకు తీవ్ర గాయాలు

**గోరంట్ల, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
తాను పెంచుకుంటున్న గొర్రెలకు పచ్చ గడ్డి సేకరణ కోసం గ్రామ చివర పొలాల్లోకి వెళ్ళిన సందర్భంలో అదే గ్రామానికి చెందిన మరో రైతు తన పంట రక్షణ కోసం పంట చుట్టూ ఏర్పాటు చేసుకున్న విద్యుత్ వైర్లను ఆ రైతు ప్రమాదవశాత్తు తాకడంతో విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో రెడ్డిచెరువుపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనరసప్ప తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వ్యక్తిని హుటావుటిన గోరంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం హిందూపురం అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం బెంగళూరు తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటనపై పోలీసుల దర్యాప్తులో వాస్తవ విషయాలు తెలియాల్సి వుంది.

## 25 ఏళ్ల జ్ఞాపకాలతో... పూర్వపు 10 విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**-గోరంట్ల ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో 1999-2000 నాటి విద్యార్థుల కలయిక**


సమ్మేళనంలో పాల్గొన్న ఆనాటి విద్యార్థులు

**గోరంట్ల, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఐదు సంవత్సరాలపాటు కలసి చదువుకొని అనంతరం ఉన్నత విద్యాభ్యాసం కోసం ఇతర ప్రాంతాల్లో స్థిరపడి 25 సంవత్సరాలు గడచిన అనంతరం పాత జ్ఞాపకాలు గుర్తుచేసుకునేందుకై గోరంట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 1999-2000 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న నాటి విద్యార్థులు ఆదివారం ప్రత్యేక సమ్మేళన కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొని ఆ కార్యక్రమానికి ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ముఖ్యఅతిథులుగా ఆహ్వానించి సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆనాటి గురువులు రఘురామిరెడ్డి, కుళ్లాయప్ప, నాగిరెడ్డి, జై చంద్రారెడ్డి, సుబ్రహ్మణ్యం, జనార్ధన్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి, కుళాయిరెడ్డి, ప్రకాష్‌లతో పాటు ఆనాటి స్కూల్ అసిస్టెంట్ శంకరలను ఘనంగా సన్మానించి పాదాభివందనం చేసి గురువుల ఆశీస్సులు పొందారు. ఈ సమ్మేళన కార్యక్రమం సందర్భంగా పూర్వ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం


అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న దృశ్యం

**గోరంట్ల, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
ధర్మవరంలోని ఎన్‌జిఓ హోంలో యుటిఎఫ్, ఆత్మీయ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఆదివారం సన్మానించడం జరిగింది. గోరంట్ల మండలం నుండి రామకృష్ణ, నాగమణి, నర్మదాలను ఘనంగా సన్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవార్డు మా బాధ్యతను మరింత పెంచిందని పిల్లలకు ఇంకా మెరుగైన విద్యను అందిస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల యుటిఎఫ్ అధ్యక్షుడు మురళి, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా కార్యదర్శులు కృష్ణప్ప, చాంద్‌బాష, నాగమణి, నర్మదా, రామకృష్ణప్ప, నగేష్, కృష్ణమూర్తి, దామోదర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నంజప్ప, నరసింహులు, మోహన్‌రెడ్డి, రామచంద్రప్ప, కెకె ప్రసాద్, ఈశ్వరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## 9న అన్నదాత పోరుకు తరలిరండి

**- వైకాపా సమన్వయకర్త ఈర లక్కప్ప, రాష్ట్రసంయుక్తకార్యదర్శి వాగేష్**


పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

**అమరాపురం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన అమరాపురం వైయస్సార్ విగ్రహం ఆవరణంలో అన్నదాత పోరు పోస్టర్ల విడుదల కార్యక్రమం ఆదివారం మండల వైకాపా కన్వీనర్ త్రిలోక్నాథ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర నియోజకవర్గ వైకాపాసమన్వయకర్త ఈర లక్కప్ప, రాష్ట్ర వైకాపా సమితి కార్యదర్శి వాగేష్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమన్వయకర్త మాట్లాడుతూ ఎరువులు బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు నిరసన కార్యక్రమాన్ని ఈనెల 9న పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వైకాపా నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. పోస్టర్ల విడుదల కార్యక్రమానికి ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, సర్పంచులు గోవిందప్ప, నరసింహప్ప, ఎంపీటీసీలు నాగభూషణ్, నారాయణ గౌడ్,ధనుంజయ, హనుమంతరాయ, కించప్ప, మంజు, నియోజకవర్గ ఐటీ వింగ్ గొల్లమారనపల్లి చిత్తన్న, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివన్న, బీసీ సెల్ అధ్యక్షుడు శివకుమార్, మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ వీరజాత రాయప్ప, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మంజు, సీనియర్ నాయకులు ఏ.నారాయణ, పేలు బండ ప్రసాద్, ఆటో తిప్పయ్య, పంచాయతీ కన్వీనర్లు శివారెడ్డి, గాలి రవికుమార్, జోగేంద్ర, శివరం మంజు, నంజుండి, బీడీ మూర్తి, ఆలదపల్లి రిటైర్డ్ హెచ్ఎం కృష్ణమూర్తి, మల్లికార్జున, నబి రసూల్, ఇషాక్, జెకె మూర్తి, ఎంజారప్ప, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రామ్మూర్తి, వీరపసముద్రం నరసింహమూర్తి, భరత రాజుతదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెయిన్ రోడ్డును పరిశుభ్రంగా ఉంచాలి

**- కార్మికులకు తెలిపిన గ్రేడ్ 2 పంచాయతీ కార్యదర్శి సర్దార్ వలి.**


పరిసరాలను కార్మికులతో పరిశుభ్రం చేయిస్తున్న కార్యదర్శి సర్దార్ వలి

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 07 ప్రభాతవార్త**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీ పరిధిలో హెలికాప్టర్ లో దిగి మెయిన్ రోడ్డు నుంచి సభ స్థలానికి చేరుకోవడం జరుగుతుందని కావున ఆయన పర్యటన సందర్భంగా రుద్రంపేట పంచాయతీలోని మెయిన్ రోడ్లు అన్ని పరిశుభ్రంగా ఉంచాలని అనంత అర్బన్ ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్, డిపిఓ, డి ఎల్ పి ఓ, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో తెలియజేయడంతో కురుకుంట గ్రేడ్ 2 పంచాయతీ కార్యదర్శి సర్దార్ వలి మెయిన్ రోడ్లన్నీదగ్గరుండి పంచాయతీకార్మికులతో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకువచ్చిపోయేంతవరకు రుద్రంపేట లోని మెయిన్ రోడ్లన్నీ ప్రతిరోజు శుభ్రం చేస్తూ ఆ ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్మికులకు తెలియజేశారు.

## ఘనంగా మాల పౌర్ణమి వేడుకలు


గోపూజ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
మండలంలో మాల పౌర్ణమి వేడుకలు ఆదివారం మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఇందులోభాగంగా వెంకటాపురం గ్రామంలో ఎమ్మెల్యే పరిటాల గోపూజలు నిర్వహించారు. అర్థరాత్రి తరువాత పొలంలోని పరిటాల రక్షణ కోసం చమురు వేసి ఈ పండుగను జరుపుకున్నారు. ఈ పండుగ ఈ ప్రాంతాలలో ఎక్కువగా జరుపుకుంటారు. దసరా పండుగ ముందు వచ్చే పౌర్ణమి రోజు ఈ పండుగను జరుపుకోవడం జరుగుతుంది. ఈ పండుగ నాటికి గ్రామీణ ప్రాంతాలలో పంటలన్నీ సాగు చేసి ఉండటంతో ఈ పంటను ఎంతో ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటారు.

## వైభవంగా పెద్దమ్మ, కొల్హాపురం అమ్మవారి జాతర


పెద్దమ్మకు కల్లుగటం, బోదనంతో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

**రామగిరి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన రామగిరిలో పెద్దమ్మ కొల్హాపురం అమ్మవార్ల జాతర ఆదివారం వైభవంగా జరిగింది. గ్రామస్తులు భక్తి శ్రద్దలతో అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారికి మొదట కల్లుగటం భోనంతో తరలి వచ్చి సమర్పించారు. అదే విధంగా కొల్హాపురమ్మ అమ్మవారికి కూడా జ్యోతులు, బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కొన్ని సంవత్సరాల అనంతరం పెద్దమ్మ జాతర రగామంలో నిర్వహించడంతో భక్తులు విశేషంగా తరలివచ్చారు. దీంతో గ్రామం కిటకిటలాడింది.

## ఘనంగా గణనాథుని నిమజ్జనం

**- నిమజ్జనంలో పాల్గొన్న యువత**


గణపతి నిమజ్జనంలో పాల్గొన్న యువత

**అగళి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
మండల పరిధిలోని ఇరిగేపల్లి గ్రామంలో గణపతి నిమజ్జనోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఉదయం 6 గంటల నుంచి స్వామి మూల విరాట్‌ను వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించడంతోపాటు గణపతి భక్తులు, యువత, కాశాయ కండువాలను ధరించి నుదుట తిలకం ధరంచి గణపతిపై పాటలు పాడుతూ భైభై గణేష అని నినాదాలు చేస్తూ బొజ్జగణపయ్యను గంగమ్మ ఒడిలోకి తరలించారు. దిగువపల్లి పుర వీధుల గుండా గణపయ్యను ట్రాక్టర్‌లో ఊరేగించారు. ప్రతి ఇంటి వారు భక్తితో గణపయ్యకు పూజలు చేయించారు. నిమజ్జనం అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

## ఉచిత వైద్య ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**అమరాపురం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన అమరాపురం ప్రాథమిక పాఠశాల ఆవరణంలో అమరాపురం వైద్య ఆరోగ్య మైత్రి కూటమి మరియు యూనిట్ హెల్త్ కాంప్లెక్స్ చిత్రదుర్గం వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. ముఖ్యంగా స్త్రీ వ్యాధిని పునులు చిత్రదుర్గం జ్యోతి విజయ కుమార్ విచ్చేసిన మహిళలకు వైద్య సేవలను దాదాపు 80 మందికి నిర్వహించారు. అదేవిధంగా పావగడ శాస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ వంకర నాయక్ 60 మందికి వైద్య సేవలను నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన రోగులకు యూనిట్ హెల్త్ కాంప్లెక్స్ చిత్రదుర్గం వారి సిబ్బందిచే ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యమైత్రి కుటుంబ సభ్యులు పద్మరాజు, డాక్టర్ బసవరాజు, టీచర్ శ్రీనివాస్ మూర్తి, రమేష్ బాబు ,అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 9న అన్నదాత పోరుకు తరలిరండి


గుడ్డంపల్లి వేణురెడ్డి పిలుపు
పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

**హిందూపురం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం విఫలమైందనందున ఇందుకు నిరసనగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 9న పెనుకొండ ఆర్డిఓ కార్యాలయం ఎదుట తలపెట్టిన ఆందోళన కార్యక్రమానికి హిందూపురం నియోజక వర్గం నుంచి ఆర్టీసీ రెండు పెద్ద సంఖ్యలో తరలిరావాలని అవార్టీ నియోజకవర్గ ముఖ్య నేత గుడ్డంపల్లి వేణురెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఆ పార్టీ కార్యాలయం వద్ద అన్నదాత పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, బాలాజీ మనోహర్, పార్టీ కన్వీనర్లు రాము, నిస్సార్, రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు షాజియాబాను, రోషన్ అలీ, మల్లికార్జున, వైస్ ఎంపీపీ ఆంజన రెడ్డి, అయూబ్ మొదలగువారు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్


మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు పుష్పగుచ్చం అందచేస్తున్న నాయకులు

**గుంతకల్లు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
రాష్ట్ర మంత్రులను టిడిపి మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, యువ నాయకులు పవన్‌కుమార్‌గౌడ్, అనిల్‌కుమార్‌గౌడ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం అనంతపురం పర్యటనకు వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్, ఏపిఐఐసి చైర్మన్ మంతెన రామరాజులకు వారు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. మంత్రులను కలిసిన వారిలో ఆ పార్టీ సీనియర్ నాయకులు కేశప్ప, వీరభద్రయ్య, కురుబ చంద్రశేఖర్, శ్రీరాములుగౌడ్, మహమ్మద్‌అలీ, ముక్కన్న గారి రామాంజనేయులు, శివప్ప వున్నారు.

## కళ, సంస్కృతిని కాపాడటంలో బి సి సి ఏ పాత్ర ప్రత్యేకమైనది


వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వ్యక్తులకు అవార్డులతో సత్కరిస్తున్న కాపు ఎమ్మెల్యే సురేష్ శెట్టి

**బళ్లారి, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త)**
మన సంస్కృతి, సంప్రదాయం శాశ్వత మతాన్ని కళల ద్వారా పరిరక్షిస్తున్నారు. అటువంటి సంస్క ృతిని కాపాడటం మరియు అభివృద్ధి చేయడంలో బళ్లారి సాంస్క ృతిక కార్యకలాపాల సంఘం పాత్ర ప్రత్యేకమైనదని కాపు క్షేత్రం ఎమ్మెల్యే సురేష్ శెట్టి అన్నారు. నగరంలోని బీపీఎస్సీ కళాశాల ఆడిటోరియంలో సంస్థ 53వ వార్షికోత్సవం, 5వ వార్షిక ఉగాది అవార్డు ప్రదానోత్సవం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఇటువంటి కార్యక్రమాల ద్వారా సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తున్నామని, లలిత కళల కళాకారులను గుర్తించి గౌరవించడం, వారికి అవార్డులు ఇవ్వడం నిజంగా ప్రశంసనీయమని ఆయన అన్నారు. మన సంస్క ృతిని కాపాడటానికి అభివృద్ధి చేయడానికి కృషి చేయడం మనందరి ప్రాథమిక కర్తవ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. శీల బ్రహ్మయ్య చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కళ్యాణ స్వామి మాట్లాడుతూ, ఈ సంస్థ చాలా సంవత్సరాలుగా మన సంస్క ృతి, మతాన్ని భావితరాలకు పరిచయం చేయడానికి కృషి చేస్తోందని చెప్పారు. ఈ సంస్థ తన శతాబ్ది ఉత్సవాలను జరుపుకోవాలని కళాకారులు దేశానికి కీర్తిని తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే సురేష్ శెట్టి, డా.దేవానంద్, వ్యాపారవేత్త నామా నాగరాజు, ఉగాది అవార్డును రాజశేఖర్, రామబ్రహ్మం, తిమ్మారెడ్డి, రాజశేఖర్, అనంతపురంకు చెందిన సాదుశేఖర్, చీలకల రామగోవింద సాగర్, విశాఖపట్నం సామవేద బాలసుబ్రమణ్యం, కాప వెంకట్, సాయి కృష్ణ, రవికుమార్, కాపా వెంకట్, అంజినప్ప, రవికుమార్‌లకు అందజేశారు. సిద్ధిమల్లకి కలభాషణూ. భీమప్పశెట్టి అవార్డును వెంకోబా శెట్టి డా.దేవన్న, టి.నాగభూషణ్, కళాబంధు పండరీనాథ్ అవార్డు నీతి రఘురామ్‌కు అందజేశారు. ధర్మవరం రామకృష్ణమాచార్య అవార్డును మురళీమోహన్, హనుమంత రెడ్డి, తిప్పేరుద్రలకు ప్రధానం చేశారు. ఇదే సందర్భంలో ఘంటసాల అవార్డు, డా. కోలాచలం శ్రీనివాస్ అవార్డు, చురనూరు అవార్డు, గాన కోకిల అవార్డు, రవి అవార్డు, వర్మ అవార్డు, జానపద అవార్డు లను ఎంపిక చేసిన కళాకారులకు, వైద్యులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, గాయకులకు, రంగస్థలం నటులకు ప్రధానం చేశారు. అధ్యక్షుడు యశ్వంత్ రాజ్, కార్యదర్శి రామచంద్ర, ఉపాధ్యక్షుడు గాదెప్ప తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిలో వీరశైవ లింగాయత మఠాల పాత్ర గొప్పది: ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి


కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి

**బళ్లారి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
వీరశైవ లింగాయత్ మఠాలు నిర్వహించిన అన్నదాన, అక్షరధాసోహాల వల్ల రాష్ట్రంలో లక్షలాది మంది జీవనోపాధి పొందగలిగారని బళ్లారి సిటీ ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి తెలిపారు. స్థానిక బసవ భవన్‌లో నిర్వహించిన బసవ సంస్క ృతి అభియాన్ ఉత్సవ్ ప్రచార వేదికలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఉనికిలోకి రాకముందు, ఆ తర్వాత తగినంత ప్రభుత్వ పాఠశాలలు లేనప్పుడు, వీరశైవ లింగాయత్ సమాజపు మఠాలు నిర్వహిస్తున్న విద్యా సంస్థల వల్ల లక్షలాది మంది విద్యావంతులై జీవనోపాధి పొందారని ఆయన అన్నారు. మఠాలు సమాజంలోని ప్రజల ఆకలిని తీర్చే పనిని అన్నదాసోహాలు నిర్వహించడం ద్వారానే కాకుండా ఆహారదానాలు నిర్వహించడం ద్వారా కూడా చేశాయని చెప్పారు. వీరశైవ లింగాయత్ కమ్యూనిటీకి చెందిన ఎమ్మెల్యేలు, లింగాయత్ సంఘ సంస్థల అభ్యర్థనకు స్పందిస్తూ, సీఎం సిద్ధరామయ్య, డీసీఎం డీకే శివకుమార్ బసవన్నను సాంస్కృతిక నాయకుడిగా ప్రకటించారు.ప్రభుత్వం తన మాటను నిలబెట్టుకుందని అన్నారు. బసవన్నను, ఆయన తత్వ సిద్ధాంతాలు, ధర్మ బోధనలు సూత్రాలను ప్రజల మనస్సుల్లో ఉంచాలనే లక్ష్యంతో, బళ్లారిలోని ప్రస్తుత కేఈబీ సర్కిల్‌కు బసవన్న పేరు పెట్టామని, అల్లం, గడిగి కుటుంబాలు విరాళంగా ఇచ్చిన భూమిలో రూ. 2 కోట్ల వ్యయంతో అశ్వరూఢ బసవన్న విగ్రహాన్ని నిర్మిస్తామని ఆయన అన్నారు. బళ్లారి జిల్లాలో కూడా బసవన్న వచన తత్వాన్ని వ్యాప్తి చేయడానికి నిర్మాణాత్మకంగా కార్యక్రమాలు రూపొందిద్దాం అని ఆయన అన్నారు. గడగ్ తొంటదార్య మఠం జగద్గురు సిద్ధరామ స్వామి, శేగుణసి బసవప్రభు స్వామీజీ, హిరేమఠం బసవలింగ పట్టదే వరు, ఉరవకొండ జగద్గురు క రి బసవ రాజేంద్ర స్వామి, సండూరు విరక్త మఠం ప్రభు స్వామి, హందిగుంద శివానంద స్వామి లు ఆసీనులు కాగా, వేదికపై ఎమ్మెల్సీ వైఎం సతీష్, మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి, మాజీమంత్రి అల్లం వీరభద్రప్ప, రామచంద్రారెడ్డి, డా. మహిపాల్, సిరిగేరి పన్నా రాజ్, వీరశైవ లింగాయత్ మహాసభ నాయకుడు చానాల్ శేఖర్, యాల్పి పంపన గౌడ, డిసిసి అధ్యక్షుడు అల్లం ప్రశాంత్, సతీష్ రెడ్డి, మాజీ మేయర్ ఎం రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## చంద్ర గ్రహణం కారణంగా మహాలయ పౌర్ణమి వేడుకల్లో తగ్గిన సందడి

**ఉరవకొండ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
మహాలయ పౌర్ణమి వేడుకలు ఆదివారం చంద్ర గ్రహణం కారణంగా ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా అంతంత మాత్రంగానే జరిగాయి. గ్రహణం రోజు మాంసాహారం తినరాదని శాస్త్రాలు చెబుతున్నాయంటూ సగానికి సగం మంది ప్రజలు పండుగను ఈనెల 9వ తేదీన మంగళవారం నిర్వహించుకోవాలని నిర్ణయించడంలో సందడి తగ్గింది. కొందరు శనివారం అర్థరాత్రి మోదలు పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లోని వీధుల్లో ప్రజలు పొట్టేళ్ళు, గొర్రెలు, మేకలను కోసుకొని రాత్రికిరాత్రే వండుకొని ఆరగించారు. పౌర్ణమి సందర్భంగా పట్టణ, వివిద గ్రామాల్లోని ఆలయాల్లో పూజలు జరుగగా సాంప్రదాయం ప్రకారం జోకోమార్క్‌ను ఊరేగించి అనంతరం ఎండిన కుంటల్లో వదిలేసి వచ్చారు. ఇలా చేయడంవల్ల సకాలంలో సంవృద్ధిగా వర్షాలు కురుస్తాయని ప్రజల నమ్మకం.

03ATP07_03ATP07.qxd 07-09-2025 PM 11:17 Page 1



# ప్రభుత్వం మెడలు వంచైనా రైతులకు న్యాయం చేస్తాం

## - అన్నదాత పోరుబాట పోస్టర్ల విడుదలలో సమన్వయ కర్త మక్బుల్

కదిరి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

.కూటమి ప్రభుత్వ మెడలు వంచైనా రైతులకు న్యాయం చేస్తామని నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త మక్బుల్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదివా రం ఈ నెల 9న అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా పోస్టర్లను ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మక్బుల్ అహ్మద్ మ ఆట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఒక్క హామీ కూడా అమలు చేయకుండా పూర్తిగా విఫలమయ్యా రన్నారు. కూటమి ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నామని ప్రగల్బాలు పలుకుతున్నారే తప్పా హామీలు అమలు కావడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం రైతులను ప్రకృతి కూడా కరుణించలేదని బాబు ప్రభుత్వ సహకారం కరువై రైతులు అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతుల సమస్యల పరిష్కా రం కోసం ఈనెల 9న తమ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు అన్నదాత పోరు తలపెట్టామని తెలిపారు. రెక్కల కష్ట ంతో అన్నం పెట్టే రైతన్నలకు మద్దతుగా ప్రతి ఒక్కరు కదిలి వచ్చి ఆర్డిఓ కార్యాలయం ఎదు ట చేపట్టే కార్య క్రమాన్ని విజ యవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే అత్తారు ఛాంద్ బాషా, రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర సం యుక్త కార్యదర్శి లింగాల లోకేశ్వరరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణీత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు బాబ్‌జాన్, ఎంపిపి హరినాథ్‌రెడ్డి, మండల కన్వీనర్లు మొండెం రవికుమా ర్‌రెడ్డి, గజ్జల రవీంద్రరెడ్డి, మబ్బు అశోక్‌కుమార్, మణికంట నాయక్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న మక్బుల్ అహ్మద్, కార్యకర్తలు

# ఘనంగా శ్రీచక్రభీమలింగేశ్వరస్వామి కళ్యాణోత్సవం

పెద్దపప్పూరు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలం చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పవిత్రపుణ్యక్షేత్రం అశ్వత్థంలో ఆదివారం పౌర్ణమి వేడుకలను ఘనం గా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీఅశ్వత్థనారాయ ణస్వామి, శ్రీచక్రభీమలిం గేశ్వరస్వా మికి అర్చకులు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే శ్రీచక్రభీమలిం గేశ్వరస్వామి, శ్రీపార్వతి దేవిఅమ్మ వారి కళ్యాణోత్స వాన్ని వేదపండితులు బాలుస్వామి, తదితరులు శాస్త్రోక్తంగా కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం పల్లకి సేవను మేళతాళాల నడుమ వైభవంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదా లు పంపిణీ చేశారు. అదేవిధంగా చంద్రగ్రహణాన్ని పురస్కరించుకుని శ్రీఅశ్వత్థనారాయ ణ స్వా మి , శ్రీచక్రభీమలింగేశ్వరస్వామి ఆలయాలకు తాళాలు వేసి మూసివేశారు. సోమవారం ఉదయం ఆలయాన్ని శుద్ధి చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 6.30 గంటలకు భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సుబ్రమణ్యం, ఆలయ సిబ్బంది గుర్రప్ప, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.



స్వామివారి పల్లకిసేవ నిర్వహిస్తున్న దృశ్యం





శ్రీఅశ్వత్థనారాయణస్వామి ఆలయం మూసివేసిన దృశ్యం

# ధర్మవరం జట్టుపై 8 వికెట్ల తేడాతో గెలుపొందిన ఎన్.పీ కుంట ఉపాధ్యాయుల క్రికెట్ జట్టు

నంబులపూలకుంట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

కదిరి ఎస్వీఎస్ఎన్ డిగ్రీ కళాశాల మైదానం లో జరుగుతున్న ఉపాధ్యాయుల క్రికెట్ టోర్నీ ఫైనల్లో ఎన్.పీ కుంట ఉపాధ్యాయుల క్రికెట్ జట్టు ధర్మవరం జట్టుపై 8 వికెట్ల తేడాతో గెలుపొంది టోర్నీ విజేతగా నిలిచింది. 13 మండలాలు 13 జట్లు పాల్గొని 21 రోజులపాటు టోర్నీ నిర్వహించారు. మొదట బ్యాటింగ్ చేసిన ధర్మవరం జట్టు 68 పరుగులకు అలౌట్ అయింది. తర్వాత బ్యాటింగ్ చేసిన ఎన్.పీ.కుంట జట్టు 11 ఓవర్లలో 2 వికెట్లను కోల్పోయి విజయం సాధించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, హరి బరీగా సాగే నేటి రోజువారి కార్యక్రమాల్లో మానసిక, శారీరక ఆరోగ్యానికి క్రీడలు సహాయ పడతాయని తెలిపారు. అనంతరం యస్‌టియు స్పాన్సర్ చేసిన విన్నర్ కప్‌ను విజయం సాధించిన ఎన్‌పి కుంట జట్టుకు అందించారు. ఈ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా సందీప్ ఎంపికయ్యాడు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓలు గోపాల్ నాయక్, రమణ, సురేష్ బాబు, సాయి, మెంటర్ గంగాధర్ రెడ్డి, ఎంపీ కుంట జట్టు కెప్టెన్ శ్రీనివాసులు, ఎస్.టీ.యూ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి, ఫ్యాప్టో ప్రధాన కార్యదర్శి గౌస్ లాజమ్, రుద్రం రెడ్డి, సురేంద్ర, శంకర్ నారాయణ రెడ్డి, ఆజమ్, మనోహర్, లక్ష్మీనారాయణ రెడ్డి, రామమోహన్, శ్రీనివాసులు, లష్కర్ నాయక్, చందు, ఆనంద్ రెడ్డి, నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఆర్గనైజర్లు శ్రీనివాసులు, రమణ, ముబా రక్, ఘనంగా నిర్వహించారు.



గెలుపొందిన జట్టు

# శ్రీకృష్ణ మందిరం నందు పౌర్ణమి వేడుకలు

నల్లచెరువు సెప్టెంబర్ 8. ప్రభాతవార్త. మండల కేంద్రంలోని వెలసిన శ్రీకృష్ణ మందిరం నందు ఆలయ అధ్యక్షులు దాదం శివారెడ్డ. ఆలయ అర్చకులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఉదయానంత్రం అభిషేకాలు స్వామివారికి ప్రత్యేక పుష్పాల అలంకరణ. శ్రీకృష్ణ అస్తోత్రం నిర్వహించి భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ గ్రామాల నుండి స్వామివారి దర్శించుకునేందుకు తరలివచ్చి స్వామివారి దర్శించుకుని శ్రీకృష్ణ కృపకు పాత్రులు అయ్యారు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు భక్తులకు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ సహాయకులు బూచిపల్లి . నరసింహారెడ్డి. శంకర్ రెడ్డి. రాజశేఖర్ రెడ్డి.వెంకటరమణ. భక్తులు పాల్గొన్నారు



పూజలు నిర్వహిస్తున్న ఆలయ అధ్యక్షుడు దాదం శివారెడ్డి. కమిటీ సభ్యులు.



శ్రీకృష్ణ మూల విరాట్

# వడ్డెర కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌కు ఘన సన్మానం

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :

వడ్డెర కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వల్లిపి శ్రీనివాసులును సూర్యవంశ వడియరాజులు సంఘం మండల అధ్యక్షుడు ఇడగుట్ట ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం మండల కేంద్రంలోని అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వల్లిపి శ్రీనివాసులుకు శాలువలు, పూలమాలలు వేసి కేక్ కోయించి సంబరాలు చేసుకున్నారు. అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ.....రాష్ట్రంలో వడ్డెర సామాజిక వర్గం అన్ని రంగాల్లో వెనుబడిఉందన్నారు. కూటమి పార్టీ ప్రభుత్వం వడ్డెర్ల అభివృద్ధి, సంక్షేమానికి పాటు పడుతుందని విశ్వసిస్తున్నానన్నారు. వడ్డెర్ల ఆర్థికంగా ఎదిగేందుకు తనవంతు సహాయసహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. తాను పార్టీకి నిబద్ధత, భక్తి, అంకితభావతంతో పనిచేయడంతోనే నన్ను వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్‌గా ఎంపిక చేసిందన్నారు. ప్రతి ఒక్కరూ నిజాయితీ, బాధా ృతాయుతంగా పనిచేస్తే అందరికి గుర్తింపు లభిస్తుందన్నారు. తన ఎంపికకకు సహకరించిన పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి ఎళ్లవేళలా రుణపడి ఉంటానన్నారు. ఇందుకు వారి ప్రతే ృక కృతజ్ఞతలు తెలియ చేసుకుంటున్నాన న్నారు. అనంతరం టిడిపి పార్టీ కార్యా లయంలో జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, ఓడిసి పిఏసిఎస్ అధ్యక్షుడు తుమ్మల మహుబూ బ్ బాష, బీసి సెల్ రాష్ట్ర కార్యదర్శి అంజినప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మస్తానమ్మ, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ఆరీఫ్ ఖాన్‌లు పూలమాలలు వేసి వడ్డెర కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వల్లిపి శ్రీనివాసులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డండగల చన్నకేశవులు, చంద్ర, చలపతి, డ్రైవర్ జయచంద్ర, వెంకటనారాయణ, డీలర్ గంగులప్ప, విజయకుమార్, వెంకట ేష్, దామోదర్, రంగనాయకులు, ఆదినారాయణ, తారానాథ్, శ్రీనివాసులు, రామచంద్ర, శ్రీరాములు, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.





డైరెక్టర్‌ను సన్మానిస్తున్న నాయకులు

# ల్యాబ్ టెక్నీషియన్‌కు రాష్ట్ర స్థాయి సేవా రత్న అవార్డు

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ నరేంద్ర ప్రసాద్ రాష్ట్ర స్థాయి సేవా రత్న అవార్డు అందు కున్నారు. నరేంద్ర ప్రసాద్ ఆదివారం కడపలోని ప్రజా సంకల్పవేదిక సంఘం నేషనల్ ప్రెసిడెంట్ రంగసాయి రెడ్డి ఆధ్వర్యంలో సేవా రత్న అవార్డు అందు కున్నారు. అనంతరం ఆయనను ఘన సన్మా నించారు. ఈ సందర్భంగా నేరేంద్ర ప్రసాద్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ. ..విధుల పట్ల భక్తి, ప్రేమ, గౌరవం, అంకితభావం, బాధ్యతాయుతంగా ప్రజలకు సేవ చేసినప్పుడే సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. సేవా రత్న అవార్డు రావడం నాలో మరింత భాధ్యత పెంచిందన్నారు. అవార్డు అందుకున్న నరేంద్రకు డాక్టర్లు భానుప్రకాష్, కమల్ రోహిత్, అసుపత్రి సిబ్బందితో పాటు మిత్రులు శుభాకాంక్షలు తెలియచేశారన్నారు.



PRAJA SANKALPA VEDIKA
STATE LEVEL SEVA RATNA AWARD – 2025
This is proudly presented to
Mr. K.NARENDRA PRASAD
In recognition of the outstanding services, dedicated efforts, and remarkable contribution towards the welfare of society, and for upholding the spirit of social responsibility and community development.
We honor you with the prestigious
"State Level Seva Ratna Award – 2025."
Date : 07th SEPTEMBER - 2025 Place : KADAPA

సేవా రత్న అవార్డు

# వైసిపి హిందూపురం నియోజకవర్గం పరిశీలకునిగా ఫయాజ్‌బాష



వైసిపి సీనియర్ నాయకులు ఫయాజ్‌బాష

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు హీరాపురం ఫయాజ్‌బాష హిందూపురం నియోజవర్గం పరిశీలకునిగా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన పార్టీ కేంద్ర కార్యాలయంతో సమన్వయం చేసుకుంటూ సంబంధిత రీజినల్ కో ఆర్డినేటర్లు, పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులకు సహాయకారిగా వ్యవహరించనున్నారు. ఆయన ఎంపిక పట్ల పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

# కదిరిలో ఉపాధ్యాయులు ఫ్రెండ్లీ టోర్నమెంట్

కదిరి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

పట్టణంలోని ఎస్‌టిఎస్ఎన్ డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం నాలుగు నియోజక వర్గాల ఉపాధ్యాయుల ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. ఈ మ్యాచ్‌లో ఎన్‌పికుంట, ధర్మవరం మధ్య జరిగింది. ధర్మవరం మొద టగా 11 ఓవర్లలో 10 వికెట్లతో 68 పరుగులు చేసింది. ఎన్‌పి కుంట జట్టు 11 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 72 పరుగులు చేసి విజయం సాధించిందన్నారు. ఫెయిర్‌ప్లే అవార్డు ముదిగుబ్బ జట్టుకు లభిం చగా, మ్యాన్ ఆఫ్‌ది సిరీష్ హరీష్‌కుమార్, మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ సందీప్ కుమార్ బెస్ట్ కీపర్ అవార్డు, మహ్మద్ రఫి, బెస్ట్ బ్యాట్స్‌మెన్ అవార్డు పవన్‌కుమార్, బెస్ట్ భౌలర్ వార్డు ఆనంద్‌నాయక్, బెస్ట్ ఫీల్డర్ సందీప్, బెస్ట్ క్యాప్టెన్ అవార్డు శ్రీనివాసులుకు లభించాయి. ఈ అవార్డులను మండల విద్యాశాఖ అధికారి గో పాల్‌నాయక్, సురేష్, రమణ, ఫ్యాప్టో నాయకులు హరి ప్రసాద్‌రెడ్డి, గౌస్‌లాజమ్, సురేంద్ర, శీన, రమణ, గంగాధర్‌రెడ్డి, జయకు మార్ చేతులు మీదుగా అందజేశారు. టోర్నీకి స్పాం సర్ చేసిన ఉపాధ్యాయులు శ్రీనివాసులు, పవన్, హరిప్రసాద్‌రెడ్డి, గౌస్‌లా జమ్, చందులను మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు అభినందించారు.



గెలుపొందిన జట్టుకు షీల్డును అందజేస్తున్న మండల విద్యాశాఖ అధికారులు

# వి లవ్ రీడింగ్





ఉయ్ లవ్ రీడింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

జాయింట్ కలెక్టర్, జిల్లా గ్రంథాల య సంస్థ అనంతపురం జిల్లా పర్స నల్ ఇంచార్జ్ శివ నారాయణ శర్మ, కార్యదర్శి జిల్లా గ్రంథాలయ సంస్థ పి.రమ అధ్వ ర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురంలో ఆదివారం ఉదయం 10 గంటలకు వి లవ్ రీడింగ్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు రిటైర్డ్ డిఎస్‌పి హరి ప్రసా ద్, డాక్టర్ అంకె రామలింగయ్య, రిటైర్డ్ ఉపాధ్యా యుడు శ్రీరాములు, రిసోర్స్ పర్సన్ మహేష్ పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థుల చేత పుస్తక పఠనం చేయించి, కథలు చెప్పించి పుస్తక విశ్లేషణ చేసి వీరిలో జ్ఞాపకశక్తిని పెంపొందించడానికి ఎంతో ఉపయోగపడిందన్నారు. తెలుగు వ్యాకరణం ఇంగ్లీషు గ్రామర్‌తో పాటు అనేక నీతికతలు చెప్పించడమైనది. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ లైబ్రెరియన్ పి.కమ్మన్న, ముత్యాల మ్మ, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌శాఖ మంత్రిని కలిసిన హిందూపురం పార్లమెంట్ అధికారి ప్రతినిధి శశాంక్‌చౌదరి



మంత్రి గొట్టిపపాటి రవికుమార్‌ను కలిసి శశాంక్‌చౌదరి

ఆత్మకూరు సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి ఆదివారం జిల్లాకు విచ్చేసిన విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను వెంకటాపురంలోని మాజీ మంత్రి రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత స్వగృహంలో ఉన్న మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు.

# వైసిపి ధర్మవరం, శింగనమల నియోజకవర్గాల పరిశీలకునిగా రమేష్‌రెడ్డి



వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణానికి చెందిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ధర్మవరం, శింగనమల నియోజకవర్గాల పరిశీలకునిగా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన పార్టీ కేంద్ర కార్యాల యంతో సమన్వయం చేసుకుంటూ సంబంధిత రీజినల్ కో ఆర్డినేటర్లు, పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులకు సహాయకారిగా వ్యవహరిం చనున్నారు. ఆయన ఎంపిక పట్ల పలువురు ఆయనకు అభినందనలు తెలియచేశారు.

# చంద్రగ్రహణం కారణంగా స్వామివారి ఆలయం తలుపులు మూసివేత

కదిరి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్ లక్ష్మీనరసింహస్వామి ఆలయ తలుపు లను ఆదివా రం చంద్రగ్ర హనం సందర్భ ంగా మూసివేసినట్లు ఆలయ ఈఓ వెండిదండి శ్రీనివాస్‌రెడ్డి, అర్చకులు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రధాన రాజగోపురం ద్వారములను మధ్యాహ్నం 1:30 నుంచి నేడు(సోమవారం) ఉదయం 6:00 గంటల వరకు మూసివేస్తారన్నారు. ఉదయం 6 :00 గం టల నుంచి స్వామివారి ఆలయ తలుపు లు తెరిచి ఆలయ శుద్ధి, పుణ్యా వచనం ఆలయ ప్రోక్షణ, పరివార దేవతా మూర్తులకు, పులికాపు, తిరుమం దనములు, నిత్య ప్రత్యాబ్దికములు గావించి ఆరాధన, నివేదన అనంతరం భక్తులకు ఉదయం 8:30 గంటల నుంచి స్వామివారి దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు వారు తెలిపారు.



ఆలయ తలుపులు మూసివేసిన నిర్వాహకులు

# మూడవ రోజు పాదయాత్ర





ఆర్డిటి గురించి ప్రజలకు వివరిస్తున్న దృశ్యం.

గార్లదిన్నె సెప్టెంబర్ 07ప్రభాతవార్త:

ప్రజా ఉద్యమ నేత సాకే గోవిందు ఆధ్వర్యంలో మూడవ రోజు గార్లదిన్నె మీదుగా సాగిం ది.. సేవ్ ఆర్డిటీ సేవ్ అనంత పురం పాదయాత్ర ఆదివారం గార్లదిన్నె ఆర్డిటి స్కూల్ వద్దకి చేరుకున్నారు.. అనంతరం ఏం ఆర్పిఎస్ నాయకులు కది రప్ప గోవిందు కి శాలువా, పూలమాలలతో సత్క రించారు.. ముందుగా గార్లదిన్నె గ్రామస్తులు అంతా ఏకమై అంబేద్కర్ విగ్ర హానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు..

అనంతరం పాద యాత్రలోగార్లదిన్నె గ్రామ ప్రజలు గోవిందు వెంట నడిచారు.. ఈ కార్యక్రమంలో నరసింహులు (సీబీటి) ,నెట్ వర్క్ లీడర్స్ సునీత,ఆదిలక్ష్మి, గ్రామ ప్రజలు భూలక్ష్మి, ముత్యాలమ్మ, అంజినమ్మ, పెద్ద నరసింహులు, నాగలక్ష్మి,పెనుగొండ చంద్రయ్య,పామిడి అంబేద్కర్ కాలనీ రామాంజనే యులు (పెద్దోడు),నీలూరు గ్రామం నల్ల పోతుల కృష్ణ, నల్ల పోతుల జాన్ బాబు,ఆవుల మహేష్, మల్లికార్జున, సురేష్, సాహితి తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు..

# శ్రీచౌడేశ్వరి అమ్మవారి అతిథిగృహం నిర్మాణానికి విరాళం అందచేసిన మోహన్



విరాళం అందచేసిన మోహన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

అమడగూరు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

ఆమడగూరు మండల కేంద్రంలో వెలిసిన శ్రీచౌడేశ్వరి అమ్మవారి అతిథి గృహం ఒక అదనపు గది నిర్మాణం కోసం బెంగళూరు సిటీ మలేనాహళ్లి మోహన కుటుంబసభ్యులు 7.50 లక్షల రూపాయల విరాళాన్ని ఆదివారం ఆలయ ధర్మకర్త పోట్టా పురుషోత్తంరెడ్డి, అలయ కమిటీ సభ్యులకు అందచేశారు. అదేవిధంగా ప్రతి అమావాస్య, పౌర్ణమి రోజున దాదాపు 200 మంది నిరుపేదలకు అన్నదాన సౌకర్యం కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ శ్రీచౌడేశ్వరి అమ్మవారి అతిథి గృహానికి మోహన్ కుటుంబ సభ్యులు విరాళం అందచేయడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా మోహన్‌ను సన్మానించి కుటుంబ సభ్యులకు శ్రీచౌడేశ్వరి అమ్మవారి ఆలయ కమిటీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అసెంబ్లీకి రా చర్చిద్దాం

## : మంత్రి సవిత

**( మొదటి పేజీ తరువాయి )** యూరియా లేదు అంటు అసత్య ప్రచారాలు చేస్తున్నారు,రైతులను అయోమయానికి గురి చేసి ప్రజలను మోసం చేస్తే వైసిపి శ్రేణులను వదిలే సమస్యే లేదన్నారు,జగన్ కు నిజంగా ప్రజల గురించి మాట్లాడాలనిపిస్తే ఈ నెల 18 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని,రాష్ట్రం లేదా కనీసం నీ పులివెందుల గురించి మాట్లాడటానికైనా దమ్ముంటే అసెంబ్లీకి రావాలని,నీకు సుదీర్ఘంగా మాట్లాడేందుకు మైకు ఇస్తామని,నీలాగ మేము మీ తల్లి గురించి,మీ భార్య గురించి అనుచితంగా మాట్లాడమన్నారు,ఉల్లికి ఉర్లగడ్డకు తేడా తెలీయని నీవు కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత లేదన్నారూ ,నేడు చంద్రబా బునాయుడు గారు చేస్తున్న అభివృద్ధిని,పెన్షన్ దారులకు అందిస్తున్న 4000 వేల పెన్షన్ ను ప్రపంచం అంతా చూస్తోందని, భారతదే శంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని పథకాలు చంద్రబా బునాయుడు గారు అమలు చేస్తు అందరి నోటా ఔరా అనిపించు కుంటున్నారని,ఈ నెల 10 న అనం తపురం జిల్లా కేంద్రంలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు 164 మంది ఎమ్మెల్యేలు వస్తున్నారని,ఈ సభ విజయవంతం చేసి వైసిపికి బుద్ధి చెప్పి, రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం పై మరింత నమ్మకం కలిగేలి చేద్దామని సోమందేపల్లి మండల తేదేపా,జనసేన,బీజేపి శ్రేణూలకు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో రాష్ట్ర ఉప్పర ఛైర్మన్ వెంకట్రాముడు, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ డివి ఆంజనేయులు , మండల కన్వీనర్ వెంకటేష్ ,టౌన్ కన్వీనర్ సూరి ,నీరుగంటి చంద్ర , సర్పంచ్ నరసింహులు, రామకృష్ణ, జనసేన నాగరాజు, రమేషు, శివశంకర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మడక వెంకట రమణ పార్థివ దేహానికి నివాళులర్పించిన కదిరి శాసనసభ్యులు

నంబులపూలకుంట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

నంబుల పూల కుంట మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మడక వెంకటరమణ మృతి చెందిన విషయం తెలియడంతో వారి స్వగృహానికి వెళ్ళి బౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులును కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఓదార్చారు. వారి వెంట ఎన్.పి.కుంట మండల నాయకులు పాల్గొన్నారు.

